


# భూత్ బంగ్లా

Gaikwad Chandrabhaga

Bhooth Banglaw

గైక్వాడ్ చంద్రభాగ

# BHOOTH BANGLA

Gaikwad Chandrabhaga
B.A. II Year
TGSWRDC, Nizamabad

SCHOOL OF
EMERGING WRITERS

We sincerely thank

Dr. ALAGU VARSHINI

Secretary, TGSWREIS

| | | |
|---|---|---|
| Book Title | : | **Bhooth Banglaw** |
| Author | : | Gaikwad Chandrabhaga |
| Editor | : | Dr. K. Sandhya Deepthi |
| ISBN | : | |
| First Edition | : | 2024 |

Copyright© **Gaikwad Chandrabhaga**

The authors are responsible for the contents of their papers compiled in the publication. The publishers or the printers or the editors are not responsible to any consequences of copyright infringement for the works presented in this volume. In spite of best efforts, there could be some errors in this publication and the reaches are requested to communicate any errors to the editors to avoid any such errors in future.

**Paramount Publishing House**

Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
Sales Offices:
Hyderabad
Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
New Delhi
C/14, SDIDC Work Centre Jhilmil Colony, New Delhi-100095,
paramountpublishers@gmail.com I alluriasr2005@yahoo.com
Published by Krishna Prasad Alluri for Paramount Publishing House and printed by him at Sai Thirumala Printers.

The 100 A.M. Project

SCHOOL OF
EMERGING WRITERS

TGSWRDC, Nizamabad
www.schoolofemergingwriters.com
schoolofemergingwriters@gmail.com/ 98495 47239

# అభినందనలు!

ఈ ఎమర్జింగ్ రైటర్స్ ఇప్పుడే ఉదయిస్తున్న రచయితలు. కొత్తగా సాహిత్యలోకంలో మొలకెత్తుతున్న సాహిత్యకారులు. తెలుగు సాహిత్యంలో ఈ "స్కూల్ ఆఫ్ ఎవర్జింగ్ రైటర్స్" ఈ -తరం విద్యార్థులకు సంబంధించిన అమూల్యమైన సాహిత్య ప్రయోగశాల. అవసరమైన కాలంలో అవసరమైన విధంగా పురుడు బోసుకున్న ఈనాటి యువ సాహిత్య శాల. లుక్ కల్చర్ పెరిగి, బుక్ కల్చర్ తగ్గిపోతున్నదనీ, చదివే అలవాటు తగ్గిపోతున్నదనీ చెప్పుకుంటున్న కాలం ఇది. ఈ-తరం పిల్లలు సాహిత్యానికి దూరం అవుతున్నారనీ, ఈనాటి విద్యార్థులు కేవలం నేటి ఆఫీసుల సాంకేతిక అవసరాలు తీర్చడానికి అవసరమైన సాంకేతిక రోబోలుగా మారిపోతున్నారనీ అందరూ బాధపడుతున్నారు. ఇలాంటి సమయంలో ఇలా యువతరం కోసం జరుగుతున్న ఈ ప్రయోగం ఓ సరికొత్త సాహిత్య ఉద్యమానికి పునరుజ్జీవనం వంటిదనే భావించాలి.

ఎనబైల తరువాత క్రమంగా సాహిత్యం, సాహిత్యం ద్వారా లభించే మానవీయ విలువలూ, ఊహలూ, కల్పనాశక్తులూ, భాషా నైపుణ్యాలూ, ఇంకా అవసరమైన అనేక విషయాలు ఏవీ విద్యార్థులకు అందకుండా, క్రమంగా మసకబారి, అదృశ్యమైపోయాయి. మరోవైపు ఎవరి గురించి వాళ్ళు సాహిత్యంలో తమ గొంతులు బలంగా వినిపించే సాహిత్య ఉద్యమాలు వికసించాయి. స్త్రీలూ, దళితులూ, బహుజనులూ, మైనార్టీలూ అద్భుతమైన సాహిత్యం సృష్టిస్తూ సాహిత్య ప్రపంచానికి కొత్త దారులు చూపించారు.

ఈ నేపథ్యంలో తెలంగాణ ఏర్పడిన దశాబ్దంలోనే, తెలుగునేలలో చదువుకునే పిల్లలు కూడా సాహిత్యంలోకి రావడం మొదలైంది. కేవలం గత పదేళ్ళ కాలంలోనే విద్యార్థులు వివిధ ప్రక్రియల్లో రాసిన పుస్తకాలు కనీసం ఐదువందలు దాటాయి. పిల్లలతో సాహిత్యం రాయించడానికి ప్రతి జిల్లాలో కార్యశాలలు జరిగాయి. సాహిత్య అకాడమీలూ, విశ్వ విద్యాలయాలూ, సారస్వత పరిషత్తూ, సాహిత్య సంస్థలూ, విద్యాలయాలూ విద్యార్థులు రాసిన సాహిత్యానికి చేయూత నివ్వడం ప్రారంభమైంది. అయితే, ఈ ప్రయత్నం చాలా వరకు ఉన్నత పాఠశాల స్థాయి విద్యార్థుల వరకే పరిమితమైంది. ఆ లోటును గత సంవత్సరం

నుంచి పూరించే ప్రయత్నం ప్రారంభమైంది. ఈనాటి యువ రచయితల కోసం తెలంగాణ ప్రాంతంలో ఉండే గురుకుల విద్యార్థులలో ఉన్న సాహిత్య సృజనాత్మక శక్తులను గుర్తించి, వెలికితీసి, తీర్చిదిద్ది, వెలుగులోకి తెచ్చే పనిని "తెలంగాణ స్టేట్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్" భుజాన వేసుకున్నది. అందుకోసం "100 ఏయం" అనే ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేసి, "స్కూల్ ఆఫ్ ఎమర్జింగ్ రైటర్స్" అనే ఒక ప్రత్యేక వ్యవస్థ ద్వారా యువతరాన్ని సాహిత్యానికి దగ్గర చేస్తున్నది. దీని ద్వారా గత సంవత్సరం వచ్చిన పదిహేను పుస్తకాలు హైదరాబాద్ బుక్ ఫేర్‌లో గత సంవత్సరం ఆవిష్కరించారు. ఇప్పుడు దాదాపు మరో ఇరవై పుస్తకాలు తెస్తున్నారని తెలిసింది. విద్యార్థుల సాహిత్యాభిమానిగా నా సంతోషం సంద్రంలా పొంగుతున్నది. ఈ సాహిత్యం రాస్తున్న వాళ్ళు పల్లెల్లో పుట్టిపెరిగిన పిల్లలు, శ్రమ జీవుల పిల్లలు, పేద వర్గాల పిల్లలు, శిష్ట సాహిత్యంతో ఏమాత్రం సంబంధంలేని కుటుంబాల నుంచి వచ్చిన పిల్లలు. అలాంటి వాళ్ళు ఇప్పుడు తమ వర్తమాన వాస్తవికతల్లోంచి తాము చూసిన జీవితాలు, తమ, తమవాళ్ళ అనుభవాలు, తమ ఊహలు, ఆశలు, కల్పనలు జోడించి వివిధ సాహిత్య ప్రక్రియల్లో సృజిస్తున్నారు. తమ గొంతులతో తమ సాహిత్యాన్ని ప్రకటిస్తున్నారు. ఇది ఈనాటి యువతరం రాస్తున్న సాహిత్యం.

నేటి విద్యార్థుల భావోద్వేగాలను పట్టించుకునే పరిస్థితి ఈ నాటి విద్యలో కానీ, కుటుంబాల్లో కానీ లేదు. దాన్ని బయటి, వ్యాపార శక్తులే పట్టించుకొని, పక్కదారి పట్టిస్తున్నాయి. దానికి విరుగుడుగా చేస్తున్న గొప్ప ప్రయత్నం ఇది! కొత్త యువ సాహిత్య రచయితలు వర్తమాన వాస్తవికలతో సృష్టిస్తున్న ఈ నాటి యువ సాహిత్యం ఇది. వీళ్ళ మీద ఈ నాటి సినీమాల ప్రభావాలు, కలగలిసి పోతున్న సరికొత్త సంస్కృతుల ప్రభావాలు బలంగానే ఉండే అవకాశం ఉంది. ప్రారంభంలో ఇది అనివార్యమే కావచ్చు. కానీ వాళ్ళు క్రమంగా తమ మార్గం తామే ఏర్పరచుకుంటారు. కృత్రిమ, గ్రాంధిక, పాఠ్య పుస్తకాల భాష పదజాలం కొంత ఉన్నా తమ ఇంటి భాష, తాము, తమ చుట్టూ ఉన్న ప్రజలు మాట్లాడుతున్న భాష, ఆ పదజాలం, ఆ వ్యక్తీకరణలు కూడా తప్పకుండా ఉంటాయి.

నందిని-పాతబంగ్లా అనే ఈ కథ ఈ యువ రచయిత్రి చంద్రభాగ రాసిన

మొదటి కథ. ఐనా కథను అనుభవం ఉన్న రచయిత్రిలాగే నడిపించింది. "తన జీవితంలో ఒక మంచి స్థాయికి ఎదిగి, ఒక మంచి డాక్టరై, తన అమ్మను మంచిగా చూసుకోవాలని, పేద ప్రజలకు ఉచిత సహాయం అందించాలని జీవిత లక్ష్యం" పెట్టుకున్న నందిని అనే అమ్మాయి కథ ఇది. 'పేద కుటుంబం, తండ్రిలేని పరిస్థితి, కష్టపడే మనస్తత్వం ఆ అమ్మాయిది. తన లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఎదురైన ఆటంకాలు, వాటిని ఆమె ఎదిరించిన విధానం ఈ కథా వస్తువు.

జానపద జీవన సంస్కృతిలోంచి వచ్చిన రచయిత్రి కనుక అక్కడక్కడా ఈ కథ జానపదులు కథలు చెప్తున్నట్టుగానే ఉండే శైలితో ఉంటుంది. మధ్య మధ్య ఆసక్తి పెంచుతూ –"అస్సలు ఏం జరుగుతుంది...? నందినిని ఎవరైనా వెంటాడుతున్నారా...? ఏం జరుగుతుందో చూద్దాం...!",– "అస్సలు నందిని లాగానే ఉన్న అమ్మాయి ఎవరు..?తను నందిని లాగే ఎందుకు ఉంది..?", –"డాక్టర్ భానుమతి నిజాన్ని బయట పెట్టగలదా...? రోషిణి జీవితం మలుపు తిరగడానికి కారణాలు ఏమై ఉండవచ్చు...?" ఇలా ప్రశ్నలు వేస్తూ, పాఠకుల ఉత్కంఠను పెంచుతూ, ఈ రచయిత్రి తన ప్రత్యేక కథన విధానాన్ని ప్రదర్శిస్తుంది.

ఈ హారర్ సస్పెన్స్ కథలో పాత్రలనూ, చదివే శోతలనూ భయపెట్టేలా ఎవరో పిలుస్తున్నట్టు వినిపించే పిలుపులూ, అరుపులూ, గజ్జెల చప్పుళ్ళూ, వాటంతట అవే మూసుకునే దర్వాజలూ, వెనకనుంచి పరుగెత్తే నల్లటి రూపాలూ, ఎవరూ లేకుండానే కనబడే పాద ముద్రలూ, గుండెలు దడదడలాడించేలా వినిపించే ఏడుపులూ ఉంటాయి. వాటికి భయపడుతూనే, ఆ భయాన్ని ఎదిరిస్తూనే నిజాన్ని కనుక్కోవడానికి ప్రయత్నించే నందిని వంటి పాత్రలూ ఉంటాయి. కేవలం చదువరుల్ని భయపెట్టించడానికి కాకుండా కథకు అవసరమైన విధంగా ఉంటూ అవి ఆసక్తిని పెంచుతూ చదివిస్తాయి.

వీటితో బాటు అమ్మాయిల్ని వలలో వేసుకుని, కిడ్నాపులు చేసి అమ్మేసే మేకవన్నె పులులూ ఉంటారు. తమ గురించి తెలుసుకున్న ఆడపిల్లల్ని హింసించి, హత్యలుకూడా చేసి, కాల్చేసేవాళ్ళూ ఉంటారు. ఇంకా తమను మోసం చేసి, చంపేసిన వాళ్ళను చంపేసి ప్రతీకారం తీర్చుకున్న ఆత్మలు కూడా ఉంటాయి.

కథలో రచయిత్రి దయ్యాలు ఉన్నాయని చెప్పినా, అవి కేవలం తమకు

అన్యాయంచేసిన వారిమీద పగతీర్చుకొనే ఆత్మలు మాత్రమే. తప్పులు చేసే వాళ్ళకు 'తప్పుచేస్తే అందుకు తగిన ఫలితం తప్పకుండా అనుభవించాల్సి వస్తుందనే హెచ్చరిక చేయడానికి రచయిత్రి ఆత్మను ఆయుధంగా చేసుకుంది. అందుకే చివరకు లి ఎంత మోసం చేసి చంపినా ఆ చేసిన మోసానికి కచ్చింతంగా ఏదో ఒకవిధంగా శిక్ష ఉంటుంది." అని చెప్తుంది. పల్లెటూళ్ళలో ఉండే నమ్మకాల్లో ఆత్మలు కూడా ఉంటాయి. తాను రాయబోయే మరో కథలో ఆత్మల్ని వదిలిపెట్టి మరింత వాస్తవికంగా మరెన్నో గొప్ప కథలు ఈ యువరచయిత్రి చంద్రభాగ కలంనుంచి రావాలని కోరుకుంటూ, తప్పకుండా వస్తాయని నమ్ముతూ ఈ యువ రచయిత్రి చంద్రభాగకు అభినందనలు!

ఈ బృహత్తర ఎమర్జింగ్ రైటర్స్‌ను వెలుగులోకి తెస్తున్న "తెలంగాణ స్టేట్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్"కు, ప్రత్యేకంగా ఈ ప్రాజెక్టును ప్రతిపాదించి, వెన్నుదన్నుగా నిలబడి క్రియాశీల బాధ్యత వహిస్తూ, ప్రధాన సంపాదకత్వం వహిస్తున్న డా. సంధ్యాదీప్తి గారికీ అభినందనలు. కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వారందరికీ,సహకరిస్తున్న వారందరికీ, ఈ కార్యక్రమంలో పాల్గొని సాహిత్యాన్ని సృష్టిస్తున్న యువ రచయితలకు పేరు పేరునా అభినందనలు!

ఎమర్జింగ్ రైటర్స్ కార్యక్రమాలు ప్రతి జిల్లాలోనూ నిర్వహించే రోజులు త్వరలోనే రావాలని మనసారా కోరుకుంటూ.

**డా. వి.ఆర్. శర్మ,**
విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు
బాల సాహితీ వేత్త.

## *Author's Note*

భూత్‌బంగ్లా కథ ద్వారా తెలుపుతున్నది ఏమిటంటే ఒక ఆడపిల్ల జీవితం ఏవిధంగా మలుపు తిరుగుతుందో, ఏవింధంగా తన లక్ష్యాన్ని తన నుండి దూరం చేసుకుంటుందో అని, అంతేకాకుండా మనం కూడా మన జీవిత లక్ష్యంలో ఒక లక్ష్యాన్ని చేరుకోవాలంటే మనం ఏలాంటి చెడు అలవాట్లకు బానిస కాకుండా ఇతర విషయాలను ఏమి పట్టించుకోకుండా, చెడు అలవాట్లను అన్నింటిని దూరం పెట్టి, లక్ష్యాన్ని ఒక పెద్ద స్థాయికి చేర్చేంత వరకు పట్టుదలతో మెదగాలి.

నేను ఈ భూత్‌బంగ్లా దయ్యం స్టోరి రాయడానికి ముఖ్య కారణం ఏమిటంటే నాకు చిన్నప్పటి నుండి దయ్యాల కథలు వినడం కాని, దయ్యాల సినిమాలు చూడటానికి ఎక్కువ ఇష్టపడతాను. ఈ కథలో ఒక అమ్మాయి చెడు అలవాటుకి లోనై తన జీవిత లక్ష్యాన్ని, ఆశయాలను దూరం చేసుకుందో ఈ కథ ద్వారా తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా నేను నా భవిష్యత్తులో క్రైం ఇన్వ్‌స్టర్‌గా ఎదగాలనుకుంటున్నాను.

– గైక్వాడ్ చంద్రభాగ

CHIEF EDITOR:

Dr. K. Sandhya Deepthi

EDITOR:

B. Sravanthi

ILLUSTRATIONS BY:

Kartheeka Palthya

# Editor's Acknowledgement

Offering my heartfelt thanks to (BA ), TSWRDC, Nizamabad for offering her unceasing support in adeptly editing this work. My sincere thanks to Emmadishetty Gowthami, Graphic Designer, Nizamabad for patiently engaging in type setting and designing process and Alluri Krishna Prasad Garu, Paramount Publishers, Hyderabad for offering timely help with the allotment of ISBN's and also bringing out the printed version of the book. I specially thank Ms. K. Lavanya, Principal, TSWRDC, Nizamabad for her unflinching encouragement towards all the literary activities we undertake to help students discover their creative potential. I thank all my colleagues for extending their support towards all the reading and writing programs at the college.

I thank the following esteemed officials at the Head Office, TSWREIS, Hyderabad for their warm support, effective feedback and direction at every phase of the book publishing process and making the journey smooth for our young and upcoming authors — Chandrakanth Reddy Sir for patiently listening to us and giving their valuable time and inputs which helped us immensely to kickstart the writing activities, Dr. A. Bhanuprasad, for proficiently guiding us in overcoming lags and to speed up the publishing process, Muhammed Hussain Garu, for taking interest and introducing me to one of the best artists, Lingaraju Sir. My cordial thanks to Mr. Varun Sharma for showing earnest enthusiasm towards understanding the intellectual and creative contexts of student community and Dr. Pavani Ayinampudi for continually sharing and reflecting through her own poetic journeys; reinforcing a worthwhile literary engagement. I owe my sincere thanks to Government of Telangana for supporting literary projects as these which remain a cornerstone of scholarly repertoire and exchange.

My deep gratitude goes to Sri.D. Ronald Rose, Secretary, TSWREIS, for his steadfast encouragement towards literary projects as we look forward to create an extensive creative expression among students — also for the the smooth execution of 100 A.M. project and supporting School of Emerging Writers at TSWRDC, Nizamabad.

Dr. K. Sandhya Deepthi
Coordinator,
School of Emerging Writers
TSWRDC, Nizamabad

## About th Artists




Palthya Karthika hails from Ankole Thanda, Nasrulabad mandal, Kamareddy district. She is currently pursuing BA III year at TSWRDC, Nizamabad. Her interests include micro art, clay art, painting. She is also a Kabaddi player and participated in many state level sports meets.

Kartheeka is also a good dancer. She likes reading books on "Che Guevara", Mahabharata and horror books. Kartheeka says, " I feel very excited to work for this book. This is my second attempt as an illustrator. While working on this book, I have really experienced the terrifying feelings that the narrative had produced in me as a reader and as an artist. My first work is also a horror book titled "Naalugova Gadhilo Natyamayuri" published in 2022."

మీరు చదువబోతున్న కథ ఒక పేద కుటుంబంలో జన్మించిన నందిని అనే అమ్మాయిది. నందిని తన జీవిత లక్ష్యంలో ఒక మంచిస్థాయికి ఎదిగి ఒక మంచి డాక్టర్‌గా ఉద్యోగాన్ని సంపాదించి తన అమ్మను మంచిగా చూసుకోవాలని, డాక్టర్‌గా పేద ప్రజలకు ఉచిత సహాయం అందించాలని నందినికి ఒక పెద్ద జీవితలక్ష్యం ఉంది. కానీ ఆ లక్ష్యాన్ని చేరేముందు తన జీవితంలో ఒక ఆటంకం ఎదురైంది. ఆ ఆటంకం తన జీవిత లక్ష్యాన్ని, ఆశయాలను తనకు దూరంచేసి దు:ఖాన్ని మాత్రమే మిగిల్చింది.




మరి ఆమె జీవిత లక్ష్యాన్నే మార్చేసిన
ఆటంకం ఏదో చూద్దామా

నందిని చాలా మంచి అమ్మాయి. అందంతో పాటు అన్ని మంచి సుగుణాలు కలిగిన అమ్మాయి. తను ఒక పేద కుటుంబంలో జన్మించింది. తన అమ్మపేరు రాధ, నాన్న శ్రీహరి.



నందిని చిన్నప్పుడే తన నాన్నని కోల్పోయింది, తర్వాత తన అమ్మనే కష్టపడి పనిచేస్తూ నందినికి నాన్న లేని లోటు లేకుండా పెంచింది. తన అమ్మ కష్టాన్ని చూసి ఎలాగైనా ఉద్యోగం సంపాదించి అమ్మను బాగా చూసుకోవాలని గట్టిగా నిర్ణయించుకుంది.



నందిని అందంతోపాటు తెలివితేటలు కలది. అన్నింట్లో ముందుండేది. ఎల్లప్పుడు పెద్దలపట్ల గౌరవభావంతో మెలిగేది. తన మాటలతో ఎదుటివ్యక్తుల యొక్క మనసులను దోచుకునేది. ఎంత కష్టం బాధ ఉన్నా ముఖంపై ఎల్లప్పుడు చిరునవ్వుతో ఉండేది. కోపం అంతకే ఉండదు.




తను ఎంతో కష్టపడి చదువుకుంది. 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణత స్థాయిలో మార్కులు సంపాదించుకుంది.



ఆ తర్వాత తను ఎంతోకష్టపడి నీట్ (NEET) కోసం పగలనకా, రాత్రనకా చదువుకుంటూ వుండేది. అంతేకాకుండా NEET తో పాటు లైబ్రరిలో కూడా గంటలపాటు సమయాన్ని గడిపేది. తను రాత్రి 12 గంటల వరకు చదువుకునేది.






కొన్ని రోజుల తర్వాత NEET ఫలితాలు వచ్చాయి. నందిని మనసు ఒకదగ్గర లేదు. తన గుండె వేగంగా కొట్టుకుంటుంది. తనకి తన గుండె శబ్దం తప్ప ఏమి వినిపించడం లేదు.

తర్వాత NEET లో ఫస్ట్ క్లాస్‌లో పాసయ్యింది. ఆ సమయంలో తన సంతోషానికి హద్దులేదు. మనస్సులో దేవుణ్ణి మొక్కుకుంది. తను ఫస్ట్ క్లాస్‌లో పాసైన విషయం తన అమ్మకి చెప్పింది. ఆ మాటలు విని అమ్మ చాలా సంతోషపడ్డది. ఆ తర్వాత నందినికి హైదరాబాద్‌లో మహాత్మ మెడికల్ కాలేజీలో ఎం.బి.బి.ఎస్ లో సీటు వచ్చింది. హైదరాబాద్‌కు వెళ్ళింది.




అక్కడ తన కాలేజ్‌ని చూసి చాలా ఆశ్చర్యపడింది. లోపలికి వెళ్ళింది. ఆ కాలేజ్‌లో అనేకమంది ఉన్నారు. నందిని ఉంటున్న రూం నెంబరు 304, Block - సి, అక్కడ ఎవ్వరు ఉండటానికి ముందడుగెయ్యరు.



ఎందుకంటే అక్కడ వింతలు జరుగుతాయి. కానీ నందినికి ఆ రూం బాగా నచ్చేసింది. వెంటనే తన అమ్మకి ఫోన్ చేసి మొత్తం చెప్పింది. ఇదంతా విన్న అమ్మ బాగా సంతోషించింది.



తర్వాతిరోజు కాలేజ్ మొత్తాన్ని పరిశీలించింది. అక్కడ అనేక పెద్ద పెద్ద హాల్‌లు ఉన్నాయి. అనేకమంది విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు. నందిని ఉంటున్న గది వెనుక పెద్ద స్మశానం ఉంది. అంతేకాకుండా ఒక పాత బంగ్లా ఉంది. చూడడానికి చాలా భయంకరంగా ఉంది.



ఆరోజు రాత్రి 12 గంటల సమయంలో నందిని తన బెడ్‌రూంలో చదువుకుంటూనే ఉంది. ఆరోజు తన కాలేజ్ వెనకాల నుండి అరుపులు, కేకలు వినిపిస్తున్నాయి. ఎవరో పెద్ద గొంతుతో ఏడుస్తున్నట్టు శబ్దాలు వినిపించాయి.



ఆ తర్వాత నందినికి చాలా భయం వేసింది. పాతబంగ్లాలో నుండి ఎవరో పిలుస్తున్నట్టుగా శబ్దాలు వినిపించాయి. నందిని అరుపులు వినిపిస్తున్న వైపునకు ల్యాంప్‌లైట్ పట్టుకుని బయల్దేరింది. బంగ్లాదగ్గరికి వెళ్ళగానే శబ్దాలు వినిపించడం లేదు. నిశ్శబ్దంగా అయిపోయింది.



తర్వాత ముందుకు సాగింది. ఎవరో బంగ్లాలోకి పరిగెత్తినట్లుగా గజ్జెల చప్పుడు వినిపించింది. తనకు చాలా భయం వేసింది. కాని ఎలాగైనా తెలుసుకోవాలని ముందుకు వెళుతుండగా ఒక ముసలాయన హఠాత్తుగా ముందుకు వచ్చి "ఇక్కడ ఏదో వింత జరుగుతుంది...! వెళ్ళు ఇక్కడి నుండి వెళ్ళు" అని గట్టిగా అరుస్తూ అక్కడినుండి వెళ్ళిపోయాడు. తను నడుస్తున్నప్పుడు తన ప్రక్కనే కాళ్ళ ముద్రలు ఏర్పడుతున్నాయి.

అస్సలు ఏం జరుగుతుంది....?

నందినిని ఎవరైనా వెంటాడుతున్నారా..?

ఏం జరుగుతుందో చూద్దాం...!




తర్వాత ఒకటేసారి పెద్దగా గాలి వీచింది. బంగ్లావద్ద నుండి ఎవరో ఏడుస్తున్నట్టు శబ్దాలు గట్టిగా అరుస్తున్నట్టు వినిపించాయి. తర్వాత నందిని భయంతో గదివైపు పరుగులు తీసింది. గది లోపలికి వెళ్ళి తలుపులు గట్టిగా పెట్టుకుని ఒక మూలన కూర్చుంది. తనకి ఆ రోజు రాత్రంతా అస్సలు నిద్రపట్టలేదు. ఆ రాత్రంతా నిద్రపోకుండా అలాగే ఉంది.






నందిని మదిలో అనేక ప్రశ్నలు వస్తున్నాయి. బంగ్లాలో వినిపించిన అరుపులు ఎవరివి? నిజంగానే అక్కడ ఎవరైనా ఉన్నారా? లేకుంటే నా భ్రమనా..? అని అనుకుంది. తర్వాత రోజు ఉదయాన్నే క్లాస్‌కి వెళ్ళింది. రాత్రి జరిగిందంతా తన స్నేహితులకి చెప్పాలనుకుంది. కాని ఎవ్వరు నమ్మరని ఇలాంటి వింతలు ఇప్పటికాలంలో కూడా జరుగుతాయా అని అనుకుంటారని తన స్నేహితులకు చెప్పలేదు. ఆరోజు క్లాస్‌లో రాత్రి జరిగిన విషయమే గుర్తుకొస్తుంది. తనకి ఏమి చెయ్యాలో ఎవరికి చెప్పాలో ఏమి తెలియడం లేదు. పాఠాలు కూడా వినకుండా రాత్రి జరిగిన విషయం గురించి ఆలోచిస్తుంది.

తర్వాతి రోజు అదే సమయం 12 గంటలు దాటిపోయింది. నందిని చదువుకుంటుంది. అదే సమయంలో పాత బంగ్లా వద్దనుండి ఎవరో పిలుస్తున్నట్టుగా శబ్దాలు వినిపించాయి. అవి ఏమంటే “నన్ను కాపాడండి... నన్ను కాపాడండి... అస్సలు వదిలిపెట్టను...” అని పెద్ద గొంతుతో మళ్ళీ ఏడుపు, అరుపులు వినిపించడం మొదలయ్యింది.



ఆ తర్వాత నందిని లేచి గదంతా తిరుగుతుంది. అరుపులు వినిపిస్తున్న వైపునకు నడుస్తుంది... ఆ అరుపులు తన గది వెనక ఉన్న పాత బంగ్లా దగ్గరినుండి వస్తున్నాయి. ఆమెకి చాలా భయం వేసింది. కానీ ధైర్యం చేసి ఎలాగైనా తెలుసుకోవాలని ముందుకుసాగింది. ఆమె వెనకనుండి ఎవరో పరుగెత్తినట్టుగా అనిపించింది. వెనుకకి తిరిగి చూసేసరికి ఎవ్వరులేరు. ఆమె ధైర్యంతో ముందుకు వెళ్ళింది.




బంగ్లా వద్దకు వెళ్ళింది. అక్కడికి వెళ్ళేసరికి మొత్తం నిశ్శబ్దంగా అయిపోయింది. నందిని బంగ్లా తలుపులు తీసి తన కుడికాలు బంగ్లాలోకి పెట్టగానే ఒక్కటేసారి బంగ్లానుండి అనేక పక్షులు అరుస్తూ బయటకు వచ్చాయి. తనకు చాలా భయం వేసింది. లోపలికి వెళ్ళింది. తర్వాత హఠాత్తుగా బంగ్లా తలుపులు వాటంతట అవే మూయబడ్డాయి. తనకి ఇంకా భయంవేసి గదంతా చూస్తుంది.




అక్కడ ఒక మూలన ఉంగరం పడి ఉండడం చూసింది. ఆ ఉంగరం మీద "R" అనే అక్షరం రాసి ఉండి, దానిపై రక్తపు మరకలు ఉన్నాయి. నందిని ఆ ఉంగరాన్ని తీసుకుని తన చేతివేలికి పెట్టుకోగానే వాతావరణం మొత్తం మారిపోయింది. ఆకాశంలో మేఘాలు గుమ్మిగూడాయి. ఆ తర్వాత గాలి వేగంగా వీచింది. బంగ్లాయొక్క తలుపులు, కిటికీలు గట్టిగా కొట్టుకుంటున్నాయి.



నందినికి చాలా భయం వేసింది. కాళ్ళు - చేతులు భయంతో వణికిపోతున్నాయి. తర్వాత వేగంగా ఆ బంగ్లాలో నుండి పరుగెత్తుకుంటూ వచ్చి తన గదిలో వెళ్ళి భయంతో తలుపులు పెట్టుకుంది. తర్వాత తనకి నిద్రపట్టడం లేదు. తర్వాత రోజు రాత్రి పడుకున్న సమయంలో తనకు భయంకరమైన కల వచ్చింది. అదేమిటంటే తనని ఎవరో తన గదిలో నుండి కాళ్ళు పట్టి గుంజుకొనిపోయి పాత బంగ్లాలో తనని ఎవరో చంపేసినట్టు కల వచ్చింది.



నందిని నిద్రలోనుండి మేల్కొంది. తర్వాత లేచి గది కిటికీ నుండి పాతబంగ్లావైపు చూస్తుండగా భయంకరమైన రూపం ముందుకొచ్చి మాయమైంది. నందిని భయంతో అలాగే చూస్తుండిపోయింది.






మళ్ళీ ఎవరో వచ్చి తన గొంతును గట్టిగా ఒత్తి "నీ చేతికి ఉన్న ఉంగరం నాకిచ్చెయ్, అది నాది" అని భయంకరమైన గొంతుతో అరుస్తుంది. ఉంగరం పెట్టినప్పటి నుండి వింతలు జరుగుతున్నాయని గ్రహించి. తన చేతివేలికి ఉన్న ఉంగరాన్ని తీసిపడేసింది. ఆ ఉంగరం ఒక పాతబడి ఉన్న బీరువ కింద పడింది. ఉంగరాన్ని తీసి పడేసిన తర్వాత గదంతా నిశ్శబ్దంగా మారిపోయింది.



ఉంగరం పాత బీరువా కింద పడిన తర్వాత నందిని మళ్ళీ ఉంగరం కోసం వెతుకగా బీరువా కనిపించింది. బీరువాని తెరిచి చూసేసరికి చేతు తాకి బీరువాలో నుండి ఒక పతబడివున్న ఫోటో కిందపడ్డది. దానిపైన నుండి గ్లాస్ పగిలిపోయింది. ఆ ఫోటోలో ఉన్న అమ్మాయి ఫోటో అచ్చం తనలాగే ఉంది. ఆ ఫోటో కింద రోషిని అని పేరు ఉంది. ఆ ఫోటోను చూసి ఆశ్చర్యపోయింది. తనలో చాలా ప్రశ్నలు పుట్టుకొచ్చాయి.

అస్సలు నందిని లాగానే ఉన్న అమ్మాయి ఎవరు...?

తను నందిని లాగే ఎందుకు ఉంది...?

అస్సలు ఆ ఉంగరం ఎవరిది... ఉంగరం కోసం విలపిస్తున్న అరుపులు ఎవరివి?.. తనకు అనేక ప్రశ్నలు వచ్చాయి. మరుసటిరోజు తన ఫ్రెండ్ అయిన రాధని కలిసింది... రాత్రి జరిగిన సంఘటన చెప్పింది. అస్సలు ఈ రోషిని ఎవరు అచ్చం నాలా ఉంది, అని అడిగింది. నందిని రాధని అడిగేసరికి రాధ మౌనంగా ఏమి సమాధానం చెప్పకుండా అక్కడినుండి వెళ్ళిపోయింది. కానీ ఎలాగైనా నందిని ఆ ఫోటోలో ఉన్న రోషిణి గురించి తెలుసుకోవాలని అనుకుంది.



జరిగిన విషయం వాళ్ళ అమ్మకి చెప్పింది. నందిని చెప్పిన మాటలు విని తన అమ్మ స్పృహ కోల్పోయింది. తర్వాత వాళ్ళ అమ్మ కండ్ల నుండి నీటిధారలు కారాయి. తర్వాత చెప్పింది, "రోషిని ఎవరో కాదు నీ అక్క. నేను మీ ఇద్దరికి జన్మనిచ్చిన, నాకు వైద్యం చేసిన డాక్టర్ భానుమతి ఇలా చెప్పింది." ఏమిటంటే మీరు ఇద్దరు కూతుళ్ళకు జన్మనిచ్చారు. కానీ మీ దురదృష్టం మీ పెద్ద కూతురు చనిపోయింది. చిన్న కూతురు మాత్రమే బ్రతికి వుంది, అని అబద్ధం చెప్పేసరికి నా గుండె పగిలిపోయింది. తను ఎవరో కాదు, నీ అక్క రోషిని అని చెప్పి ఏడ్చింది.



నందిని కూడా తన అమ్మ చెప్పిన మాటలు విని బాగా ఏడ్చింది. ఇన్ని రోజులుతన అక్కతో మాట్లాడే, కల్సివుండే అదృష్టం దక్కలేదని బాగా దు:ఖించింది. అస్సలు తన అక్క రోషిణి ఏమైపోయింది? ఆ ఉంగరం ఎవరిది తనకి ఏమీ అర్థం కావడం లేదు. ఎలాగైనా తన అక్క రోషిని గూర్చి తెలుసుకోవాలనే ఉద్దేశంతో డాక్టర్ భానుమతి దగ్గరికి వెళ్ళింది.

డాక్టర్ భానుమతి నిజాన్ని బయట పెట్టగలదా...?

రోషిని జీవితం మలుపుతిరగడానికి కారణాలు ఏమై ఉండవచ్చు...?



నందిని డాక్టర్ భానుమతి దగ్గరకు వెళ్ళింది. డాక్టర్ భానుమతి నందినిని చూసి చూడనట్టుగా వెళ్ళిపోయింది. భాను గుండెల్లో భయం మొదలైంది. ఎలాగైనా డాక్టర్ భానుమతికి నిజం చెప్పేలా చేసింది. నిజాన్ని ఒప్పుకుని నిజం చెప్పింది డా॥ భానుమతి.






నందిని, రోషిణి జన్మించినప్పుడు జరిగిన సంఘటన...

కథ ప్రారంభం – భాను :

డాక్టర్ భానుమతి : మీ అమ్మ మీకు ఇద్దరికి జన్మనిచ్చిన ఆసుపత్రిలోనే ఇద్దరు ధనవంతులు సందీప్, చందన అనే ఇద్దరు దంపతులు వచ్చారు.


వాళ్ళకు పెళ్ళి అయి ఏడు సంవత్సరాలు అయింది. వాళ్ళకు ఆస్తులు, భూములు చాలా ఉన్నాయి. కానీ సంతానం లేదు. ఆసుపత్రికి చిన్నపిల్లలను దత్తత తీసుకోవడానికి వచ్చారు. అప్పుడు వాళ్ళ కన్ను మీ ఇద్దరి మీదా పడింది. వాళ్ళిద్దరు మీ అక్కని చూసి ఈ పాప మాకు కావాలని బ్రతిమాలారు.




కావాలంటే మీకు ఎంత డబ్బైనా ఇస్తాను, అనేసరికి నేను డబ్బుమీద అత్యాశతో మీ అక్కని వాళ్ళిద్దరికి ఇచ్చి, మీ అమ్మతో మీ ఒక్క కూతురు చనిపోయింది, ఒక్క కూతురు బ్రతికివుందని అబద్ధం చెప్పాను.


కాని మీ అక్క మహాత్మ మెడికల్ కాలేజీలో చదువుతుందని తెలిసింది అని చెప్పింది. ఆ తర్వాత నందిని తన అక్క రోషిని ఫ్రెండ్ అయిన రాధను కలిసి తన అక్క రోషిని గురించి అడిగింది. అడగగా రాధ చెప్పింది.





**రోషిణి కథ :**

నేను మీ అక్క రోషిని మంచి స్నేహితులం. మీ అక్క నేను ఎక్కడికి వెళ్ళినా ఇద్దరం కలిసి వెళ్ళేవాళ్ళం. ఏ పనిచేసినా కలిసి చేసేవాళ్ళం. మీ అక్కని పెంచుకున్న తల్లిదండ్రులు సందీప్, చందన మీ అక్కకి ఏ కష్టాలు తెలియకుండా పెంచారు. ఏదడిగినా కాదనకుండా అన్ని తెచ్చిపెట్టేవారు. తను అన్నింట్లో ముందుండేది. తన స్వభావం చాలా మంచిది. చదువులో ఎప్పుడు ముందుండేది.




కాని కొన్నిరోజులుగా మీ అక్క రోషిని నాకు చెప్పకుండా ఎక్కడికో వెళ్ళేది. నేను చాలా సార్లు అడగాలనుకున్నా కాని అడిగిన ప్రతిసారి ఏదోసాకు చెప్పేది. ఒకరోజు రోషిని వెళ్ళేటప్పుడు తనని ఫాలో చేశాను.



అయితే అక్కడ మీ అక్క మా క్లాస్‌లో చదువుతున్న రాహుల్‌తో టీ హబ్‌లో కూర్చొని మాట్లాడుతుండడం చూసాను. తర్వాత అది చూసి నేను అక్కడ ఉండలేను. అక్కడి నుండి వచ్చేశాను. రెండు గంటల తర్వాత ఇంటికి వచ్చింది. అప్పుడు గట్టిగా అడిగాను అస్సలు ఏమైంది, రోజు ఎక్కడికి వెళుతున్నావ్, నాకు చెప్పలేనంతగా పెద్ద విషయం ఏముంది అని గట్టిగా నిలదీశాను. అప్పుడు చెప్పింది.


ఏమని అంటే నేను ఒక అబ్బాయిని ప్రేమిస్తున్నాను. అతని పేరు రాహుల్, మన క్లాస్‌మెంటునే అని చెప్పి, మాకు ఇలానే ల్యాబ్‌లో పరిచయం మొదలయ్యింది. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. అతను చాలా మంచివాడని చెప్పింది. కాని నాకు అతనిమీద అనుమానం వచ్చింది.





ఎందుకంటే రాహుల్ ఎల్లప్పుడు అనేకమంది అమ్మాయిలతో క్లబ్‌కి తరచుగా తిరగడం చూశాను. ఈ విషయం వెంటనే రోషిణికి చెప్పాను. కానీ రోషిణి నమ్మలేదు. నన్ను తిట్టేసింది, ప్రతిరోజు రోషిణి రాహుల్‌తో కలవడం, మాట్లాడడం నాకు నచ్చలేదు. రోషిణికి ఎన్నిసార్లు చెప్పినా నామాట వినలేదు. నేను మీ అక్కతో మాట్లాడడం మానేశాను.

ఇట్లా కొన్ని రోజులు గడిచాయి. రోషిని కూడా క్లబ్‌కి వెళ్ళడం రాహుల్‌తో ఎక్కువ టైం గడపడం ప్రారంభించింది. ఇద్దరి మధ్య ప్రేమ పెరిగిపోయింది. ఇలా ఒక సంవత్సరం గడిచిపోయింది. రోషిణి మార్కులు కూడా తక్కువ వచ్చాయి. బాగా ఏడ్చింది. తర్వాత ఒకరోజు రోషిణి రాహుల్ ఇంటికి వెళ్ళింది. అక్కడ చాలామంది అమ్మాయిలను కిడ్నాప్‌చేసి అమ్మడం చూసింది. చాలామంది అమ్మాయిలను బంధించారు.






ఇదంతా చూసిన రోషిణి మనసు విరిగిపోయింది. వెంటనే అక్కడినుండి వెళ్ళిపోదామనే టైంకి రాహుల్ రోషిణిని చూశాడు. రోషిని పరుగులు తీసింది. అప్పుడు రాహుల్‌తో తన స్నేహితులను తీసుకుని రోషిణిని పట్టుకోవడానికి రోషిణి వెంట తీసి పరుగెత్తారు. రోషిణి పరుగెత్తుకుంటూ కాలేజ్ వద్దకు వచ్చి దాక్కుంది. రాహుల్ కూడా అతని ఫ్రెండ్స్‌తో వచ్చాడు.





నలుగురు నాలుగు దిక్కులు వెతికారు. రాహుల్ ఒకవైపు వెతికాడు. తర్వాత రోషిణి ఫోన్‌కి కాల్ చేశాడు. ఫోన్ ఒకటేసారి మ్రోగింది. ఫోన్ శబ్దం వినిపించిన వైపునకు వెళ్ళాడు. రాహుల్ రోషిణిని పట్టుకున్నాడు.



ఆమెని కిడ్నాప్ చేసి పాతబంగ్లా వద్దకు తీసుకు వెళ్ళాడు. అప్పుడు రోషిణిని పాతబంగ్లాలో బంధించాడు. రోషిణికి తన ఫ్రెండ్ అయిన 'రాధ' చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి. అప్పుడు తన మంచి స్నేహితురాలైన రాధని అపార్థం చేసుకుందని మనస్సులో దు:ఖించింది. తర్వాత రోషిణి అనేక మాటలు రాహుల్‌తో అన్నది... అనేకమంది అమాయకమైన అమ్మాయిలను అమ్మడానికి నీకు ధైర్యం ఎక్కడినుండి వచ్చింది.





ఇంతకి నువ్వు మనిషివా.. లేకుంటే మృగానివా అని నువ్వు చేసిన మోసానికి తగిన శిక్ష దక్కాలని చెప్పి పోలీసు కాంప్లెంట్ ఇద్దామని తన పర్సునుండి ఫోన్ తీసింది. రాహుల్ వెంటనే తన చేతిలోనుండి ఫోన్‌ని లాక్కొని, చెంపమీద లాగి కొట్టాడు. తర్వాత తన నిజస్వరూపం మొత్తాన్ని తెలిపాడు. నువ్వే కాదు చాలా మంది అమ్మాయిలను ప్రేమ అనే పేరుతో వారితో ఆడుకుంటా అని చెప్పాడు.




అంతేకాకుండా ఆడపిల్లలను అమ్మడం బిజినెస్ అని చెప్పాడు. తర్వాత రోషిణి చాలా బాధపడింది. రోషిణి అక్కడినుండి పారిపోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసింది. అతను ముందు కూడా చాలా మంది అమ్మాయిలని అమ్మాడు. ఈ విషయం రోషిణి ఎక్కడ చెప్తుందో అని ఆమెను కూడా అలాగే బాగా ఒత్తిడికి గురిచేశాడు. తర్వాత అతని ఫ్రెండ్స్‌తో కలిసి ఆమెని లైంగిక దాడికి గురిచేశారు. ఆమెలో ప్రాణం ఇంకా బ్రతికే ఉంది. వారితో ప్రాణభిక్ష అడిగింది. దయచేసి నన్ను వదిలిపెట్టండి.. ప్లీజ్.. అని బ్రతిమాలింది.




ఆమె మాటలు ఏమి వినకుండా ఆమెని చాలా విధాలుగా హింసించారు. రోషిణిని పాతబంగ్లాలో ఉంచి తలుపుపెట్టారు. రెండురోజుల తర్వాత అక్కడ వెళ్ళి చూశారు. రాహుల్ అతని ఫ్రెండ్స్ వెళ్ళి చూసేసరికి రోషిణి చనిపోయి ఉంది. రాహుల్‌కి చాలా భయం వేసింది. అప్పుడు రాహుల్ తన స్నేహితులతో కలిసి ఆమె శవాన్ని ఆ బంగ్లాలోనే కాల్చివేశారు.

ఇదంతా విన్న నందిని కన్నుల నుండి కన్నీటి ధారలు ఆగలేవు. ఒకే మాదిరిగా కారుతున్నాయి. రోషిణి గురించి నీకెలా తెలుసు అని అడిగితే, నాకు రోషిణి ఎలా చనిపోయిందో తనే చెప్పింది. నేను రోషిణిని చివరిసారిగా రాహుల్‌తో పబ్‌లో చూశాను. ఆ తర్వాత తాను ఎక్కడ కనిపించలేదు. చాలా చోట్ల వెతికాను. రాహుల్ దగ్గరికి వెళ్ళి అడిగితే తనలో నాకు భయం కనిపించింది. భయంతో నాకు తెలియదు అని చెప్పాడు.






కాని నాకు అతని మీద అనుమానం వచ్చి అతను వుండే రూంకి వెళ్ళి మొత్తం చూశాను. ఏమైనా ఆధారాలు దొరకుతాయని ఏమీ ఆధారాలు దొరకలేవు. తర్వాతిరోజు రోషిణి వాళ్ళ ఇంటికి వెళ్ళి చూసేసరికి వాళ్ళ తల్లిదండ్రులు ఇద్దరు రోషిణి గురించి చాలా బాధపడుతున్నారు. వాళ్ళ అమ్మకి ఆరోగ్యం పాడయ్యింది. వాళ్ళ నాన్న మొత్తం తిండి మానేసి పిచ్చివాడిలా మిగిలిపోయారు. నేను వెళ్ళి రోషిణి గురించి మిస్సింగ్ కేస్ రాశాను. పోలీసులు విచారణ ప్రారంభించారు.




ఊర్లో అంతా పోస్టర్‌లు, ఫోటోలు అతికించారు. కొన్ని రోజుల తర్వాత కాలేజ్‌కి వెళ్ళాను. అలాగే రోషిణి గదికి వెళ్ళాను. అప్పుడు సమయం సాయంత్రం 6 గంటలవుతుంది. తన గదిమొత్తం చూశాను. తన ఫోటో తప్ప ఏమి కనిపించలేదు. తర్వాత ఒక్కటేసారి ఏడుపుశబ్దం వినిపించింది. గదిలో ఎవరో ఉన్నట్టు అనిపించింది. నాకు భయంవేసి వెళ్ళిపోదామని చూసేసరికి తలుపు గట్టిగా దానంతట అదే మూసుకుపోయింది.




నా గుండెలో భయం మొదలైంది. ఎవరో గట్టి గట్టిగా ఏడుస్తున్నారు. బెడ్‌రూంలోకి వెళితే అక్కడ మూలకి ఏదో కూర్చొని ఉంది. తర్వాత చూసి చూడంగానే మాయమైంది. తర్వాత భయపడి బయటకు వెళ్ళిపోవడానికి ప్రయత్నించాను. ఒక్కటేసారి భయంకర రూపం ముందుకొచ్చి మాయమైంది. గట్టిగా అరవడం మొదలుపెట్టాను. గదంతా నిశ్శబ్దంగా అయిపోయింది. లైట్‌బల్బ్ పగిలిపోయింది. ఏదో నల్లటిరూపం హఠాత్తుగా వెనుకనుండి పరిగెత్తినట్టుగా అనిపించింది.

మళ్ళీ మొబైల్ లైట్ వేసి గదంతా చూశాను. ఒక్కటేసారి భయంకరమైన ఒక రూపం ముందుకొచ్చింది. నేను అది చూసి భయంతో అలాగే ఉండిపోయా. కాసేపు నోటినుండి మాట రాలేదు... తర్వాత మాయమైంది.







ఎవరక్కడ... నేను అడిగేది మిమ్మల్నే. ఎవరు మీరు? మీకేం కావాలి? అని గట్టిగా అరిచాను. తర్వాత పెద్ద గొంతుతో మళ్ళీ ఏడ్చినట్లుగా శబ్దాలు వినిపిస్తున్నాయి. నాకు ఆ స్వరం అచ్చం రోషిణి స్వరంవలే అనిపించింది. కానీ నాకు స్వరం మాత్రమే వినిపిస్తుంది. ఎవ్వరు కనిపించడం లేదు. నేను రోషిణి అని మెల్లగా అరిచాను.



ఇంకా గట్టిగా ఏడ్వడం మొదలుపెట్టింది. రోషిణి ఏమైంది. ఎక్కడున్నావ్...? నువ్వు నాకు కనిపించడం లేదు, నీ గొంతు మాత్రమే వినిపిస్తుంది. అసలేమైంది....? ఏమైపోయావు? నిన్ను వెతకని చోటులేదు. తర్వాత తను జరిగిందంత చెప్పింది. అలా విన్న తర్వాత నా కాళ్ళు భూమి మీద ఆగలేవు.. కన్నీరు ఒకటేతీరుగా కారుతున్నాయి. నాకు అస్సలు నమ్మకం కలగలేదు. ఎలాగైనా రాహుల్‌ని శిక్ష ఇప్పించాలనుకున్న కానీ నా దగ్గర ఎలాంటి ఆధారాలు లేవు, కేసు పెడదామని స్టేషన్‌కి వెళితే నా మాటలను ఎవరు నమ్మలేదు.. రోషిణి తల్లిదండ్రులకు ప్రజలు, అనేక మంది అనేక మాటలతో కించపరిచారు. అనరాని మాటలతో వారిని బాధపెట్టారు.



ఈ మాటలు విన్న సందీప్ తండ్రి గుండెపోటుతో చనిపోయాడు. అందుకే ఏమి అనకుండా అలాగే ఉండిపోయా ఇదంతా విన్న నందిని ఎలాగైనా తన అక్క రోషిణికి న్యాయం ఇప్పించాలనుకుంది. తన అక్క ఉండే గదిలోకి అడుగుపెట్టగానే తన అక్కకి జరిగిందంతా తన మైండ్‌లో తిరుగుతుంది. రోషిణి ఆత్మ నందిని దేహంలోకి ప్రవేశించింది.




ఆ రోజు అమావాస్య రాత్రి 12 గంటల సమయం... ముందుగా రోషిణిని చంపిన రాహుల్ ఫ్రెండ్స్ వద్దకు వెళ్ళింది. అప్పటికి వాళ్ళు పార్టీ చేసుకుంటూ ఉన్నారు. నందిని అక్కడికి వెళ్ళి రాహుల్ ఫ్రెండ్స్‌ని భయాందోళనకు గురి చేసి, హతమార్చి పాతబంగ్లా వద్ద మృతదేహాలను పడేసింది.



ఆ తర్వాత నందిని రాహుల్ ఇంటికి వెళ్ళి తలుపులు తట్టింది. అప్పుడు రాహుల్ తన రూంలో ఒక అమ్మాయితో ఉన్నాడు. రాహుల్ వచ్చి తలుపులు తీశాడు. అక్కడ ఎవ్వరులేరు. మళ్ళీ తలుపులు తట్టింది. మళ్ళీ చూశాడు. ఎవ్వరు లేరు, ఒక నల్లటి పిల్లి ఎదురైంది, భయపడి కింద పడ్డాడు.

అప్పుడే కరెంట్ పోయింది. చిమ్మచీకటి తలుపులన్ని వాటంతటఅవే అవే మూసుకుపోయాయి. తన రూంలో తన పక్కన ఏదో భయంకరమైన రూపం కూర్చుంది. చూసి చాలా భయపడ్డాడు. తన గదిలో నల్లటి రూపం అటు ఇటు తిరుగుతుంది. ఎవరక్కడా...? భయంతో వణుకుతూ అడిగాడు... ఎవరు.. మీరు.. మీకేం కావాలి.. అని టార్చ్ వేశాడు. హఠాత్తుగా వంటగదిలో ఉన్న గ్లాస్‌లు పగిలిపోయాయి.





నల్లనుండి చుక్కలు చుక్కలు నీరు కారుతున్నాయి. లోపలికి వెళ్ళి చూస్తే కాలిముద్రలు రక్తంతో ఏర్పడ్డాయి. రాహుల్‌కి ఇంకా భయం వేసింది. లోపల ఉన్న అమ్మాయి భయపడి పారిపోయింది. లోపలికి వెళ్ళి తలుపులు గట్టిగా పెట్టుకున్నాడు. మళ్ళీ ఎవరో రాహుల్‌తో నేను రాహుల్ ఇక్కడికి రావా..? అని శబ్దాలు వినిపించాయి. ఎవరుమీరు? అని భయంతో అరిచాడు.



నేను రోషిణి గుర్తుకున్నానా... అని పెద్ద గొంతుతో చెప్పింది. రాహుల్ భయపడుతూ.. నువ్వా! నీవు చచ్చిపోయావు కదా... నేనే నిన్ను చంపేసా, మళ్ళీ నాతో చావడానికి వచ్చావా?.. నీకేమి కావాలి? అని అన్నాడు. నిన్ను వదిలి ఎక్కడికి వెళతా అని గట్టి గట్టిగా నవ్వసాగింది. ఆ తర్వాత హఠాత్తుగా టి.వి. దానికదే ఆన్ అయ్యింది.

టి.వి.లో న్యూస్ వచ్చింది. ఏమంటే పాతబంగ్లా వద్ద నలుగురు యువకులు కార్ ఆక్సిడెంట్‌లో ఘోరంగా చంపబడ్డారని, మృతదేహాలు ఊరికి చివరన ఉన్న పాతబంగ్లా దగ్గర పడివున్నాయని.. వచ్చింది. ఆ నలుగురు ఎవరో కాదు రాహుల్‌తో కల్సి రోషిణిని హతమార్చిన స్నేహితులు. రాహుల్ న్యూస్ చూసి చాలా భయపడ్డాడు.






గుండె స్పందన మొదలైంది. రోషిణి ముందుకొచ్చి నిలబడ్డది. రూపం చూడడానికి భయంకరంగా ఉంది. అతను భయపడుతూ నన్నేమి చేయొద్దు ప్లీజ్ నన్ను క్షమించు అని కాళ్ళమీద పడ్డాడు. ఒకప్పుడు నేను కూడా ఇలాగే బ్రతిమాలా, నన్ను వదిలిపెట్టవా అని క్రోధంతో తనను చంపిన పాతబంగ్లావైపు లాక్కెల్లి ఘోరంగా చంపి అదే స్థలంలో రాహుల్‌ని హతమార్చి అక్కడే మాయం చేసింది.



అప్పటినుండి ఆ పాతబంగ్లా వద్దకు ఎవ్వరు వెళ్ళరు. ఒకవేళ వెళ్ళిన తిరిగిరారు. ఆ పాతబంగ్లా ముందర 'ఎవ్వరు లోనికి రావద్దు' అని రాసి వుంది. ఒక్కొక్కసారి ఆ పాతబంగ్లా నుండి వింత శబ్దాలు వినిపిస్తుంటాయి. ఆ బంగ్లావద్దకు వెళ్ళిన వారు తిరిగి రారు. అప్పటినుండి ఆ పాతబంగ్లాకు భూత్ బంగ్లా అని పేరువచ్చింది. ప్రజలు చాలా భయపడుతున్నారని పూజలు చేసి ఆ భూత్‌బంగ్లాను మూసివేశారు.



అయినప్పటికి అక్కడి నుండి ఒక్కొక్కసారి వింత శబ్దాలు వినిపిస్తుంటాయి. అక్కడికి ఎవ్వరు వెళ్ళరు. అప్పటినుండి ఎవరైనా ఆడవాళ్ళపై అత్యాచారాలు గాని అఘాయిత్యాలు, మోసం చేసి చంపడం వంటివి చేస్తే రోషిణి ఆత్మ వారిని అస్సలు వదిలేది కాదు. తర్వాత తన కోరికను తీర్చింది. అక్కడే వుంటూ మంచిగా చదువుకుని డాక్టర్ ఉద్యోగాన్ని సంపాదించింది.

నందిని తన పేరుని రోషిణిగా మార్చుకుని 'రోషిణి హాస్పిటల్' అనే పేరుమీద ఒకపెద్ద ప్రభుత్వ ఆసుపత్రిని కట్టి ఎంతో మంది పేద ప్రజలకు ఉచిత వైద్యం చేస్తూ ఎంతో పేరుప్రతిష్ఠలు సంపాదిస్తూ తన అమ్మకి ఒక గొప్ప కూతురుగా చాలా గౌరవాన్ని సంపాదించింది.



అలాగే తన అక్క రోషిణిని పెంచుకున్న అమ్మని కూడా తన అమ్మతో సమానంగా గౌరవిస్తూ చక్కగా చూసుకుంది. ఎప్పుడు రోషిణి నందినికి తోడుగా ఉండేది.

చూసారా ఎంత మోసం చేసి చంపినా ఆ చేసిన మోసానికి కచ్చితంగా ఏదోఒకవిధంగా శిక్ష ఉంటుంది. ఆపైన భగవంతుడు అన్ని చూస్తునే ఉంటాడు. కాబట్టి తప్పు పని చేసేముందు పైన భగవంతుడు చూసేవాడు ఉన్నాడని గుర్తుపెట్టుకోండి.

❖ ❖ ❖



## About the Author



Chandrabhaga hails from Pandufaram village, Bodhan Mandal, Nizamabad district. She finished her schooling and intermediate from KGBV, Amdapur. Her parents Late Mr. Srihari and Ms. Radhabai remain her inspiration. She is immensely motivated by her mother's consistent encouragement towards education. Chandrabhaga is ever grateful to her mother as she works really hard to meet the needs of the family—she would never turn her back when it comes to providing for her children's education. Our young poet has always been fascinated by the horror narratives since her childhood. Her book Booth Bungalow reflects the twists and turns in the life of a girl. The young author gives us a message that if we wish to reach a goal, we must be determined and focused without submitting ourselves to any bad habits in the process of achieving our dream. As Chandrabhaga is very fascinated about the 'Horror', she would like to engage in researching about horror narratives in the future. She also enjoys oral narration of the stories. In the coming days, she would want to explore more of crime and horror narratives, especially catered to young generation. Her dream is to become an IAS officer. Chandrabhaga is currently pursuing BA II year at TGSWRDC(W), Nizamabad.

SCHOOL OF
EMERGING WRITERS
www.schoolofemergingwriters.com